# సుందోపసుందులు

  

పూర్వం సుందోపసుందులు అనే అన్నదమ్ములు బ్రహ్మ చేతిలో "ఎవరి చేతిలో చావకుండా" వరం పొంది తమ బలపరాక్రమాలతో చాలా రాజ్యాలు జయించి దేవతలని, ప్రజలని పీడిస్తూ పరిపాలన సాగిస్తూ ఉండేవాళ్ళు. వీళ్ళ బాధలు పడలేక, దేవతలు ప్రజలు శివుడికి మొరపెట్టుకుంటే, శివుడు వెళ్ళి విష్ణు మూర్తిని అడగమన్నాడు.

సరే వీళ్ళంతా కలిసి విష్ణుమూర్తి దగ్గరికి వెళ్ళి మొరపెట్టుకున్నారు. విష్ణుమూర్తి అభయం ఇచ్చాడు, వీళ్ళ సంగతి నేను చూస్తాను అని.

ఒక సారి సుందోపసుందులు వేటకోసం అడవికి వెళ్ళి, అలసిపోయి ఒక చోట విశ్రమించారు. అప్పుడు వారికి ఒక త్రిలోక సుందరి కనిపించింది. అప్పుడు వాళ్ళు ఇద్దరూ , ఆమె అందానికి ముగ్ధులై ఎవరికి వారు ఆమెను చేపట్టాలి అని ఉవ్విళ్ళూరసాగారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆ అతిలోక సుందరి ఎవరు ? మోహినీ రూపం ధరించిన మన విష్ణు మూర్తి అన్నమాట.

వీళ్ళు వెంటపడగా, మోహిని వారిని ఉద్దేశించి " సుందరులారా ! మీలో ఎవరో ఒకరినే నేను నా భర్తగా అంగీకరించగలను, మరి మీలో మీరు ఎవరు బలవంతులో తేల్చుకుని, అలా గెలిచిన వారే నన్ను చేబట్టాలి" అని అనగానే, సుందోపసుందులు పోట్లాడుకోవటం మొదలు పెట్టారు.

సుందుడు " నేను పెద్దవాడిని, కాబట్టి ఈమె నాకు రాణి కావలెను" అని, ఉపసుందుడు ఏమో "ముందుగా ఆమెను నేను చూసాను, కాబట్టి ఆమె నా సొత్తు" అని వాదనకి దిగి ఒకళ్ళనొకళ్ళు పొడుచుకుని చచ్చారు.

చూశారా పిల్లలూ, మన విష్ణు మూర్తి , అలా మోహినీ రూపంతో ప్రజలకు, దేవతలకు సుందోపసుందులనుండి విముక్తి కలిగించాడు అన్న మాట.

అప్పటినుంచి, లోకంలో దుర్మార్గులయిన అన్నదమ్ములు గాని, మిత్రులు గాని తమలో తామే పోట్లాడుకోవటం జరిగితే వారిని సుందోపసుందులు అనటం పరిపాటి అయ్యిందన్న మాట.

Keywords: Sundopasundulu, Mohini, Vishnu Murthy, Pillala Kathalu

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com